
# తెరచాప దించిన పడవ

**అరుణ**

"ఎంతుంది పద్మా, టెంపరేచర్?" అన్నాడు ఇంట్లోకి వస్తూనే ప్రొఫెసర్ శర్మ.

"హండ్రెడ్ అండ్ టూ పాయింట్ సిక్స్! మార్నింగ్‌నుండీ స్టెడీగావుంది." అంది నర్స్ పద్మ ధర్మామీటర్‌వంక పరిశీలనగా చూస్తూ.

బెడ్‌మీద భూషణ్ బాధగా అటు నుండి యిటు పొర్లాడు. గోడమీద గడియారంలో జీవితం తరిగిపోతున్నది. శర్మ నిట్టూర్చాడు.



''నిన్న ఎంతుంది?'' అన్నాడు పద్మవంక చూసి.

పద్మ ఛార్ట్ తీసి చూసి ''హండ్రెడ్ అండ్ త్రీ.'' అంది.

''ఫోర్ పాయింట్స్ తగ్గిందా? మనం అనుకున్నట్లు పనిచేయటంలేదు.'' అన్నాడు నిరాశగా.

ఆయన ముఖంనిండా ముత్యాలబిందువులు మెరిసినాయి. ముడుతపడిన ముఖంలో ఎన్నో అనుభవాలు ముడులు వేసుకున్నాయి. ప్రేమగా కొడుకు ప్రక్కలో కూర్చున్నాడు.

''ఎలావుంది నాయనా?''

భూషణ్ నీరసంగా మూలిగాడు. మూసుకుపోయిన కళ్ళను తండ్రి వైపుకి త్రిప్పి ''నా–న్నా!'' అన్నాడు అప్పుడే మాటలను నేర్చుకొంటూన్న చిన్నపిల్లాడిలా!

రోగంతో పాలిపోయిన కొడుకు వంక చూస్తూ ''బాధగా వుందా?'' అన్నాడు.

భూషణ్ మాట్లాడలేదు. జీవచైతన్యం హరించిపోతూన్న ముఖాన్ని తలగడలో దాచుకుని పడుకున్నాడు.

శర్మ కళ్ళలో నీళ్ళు తిరిగినయి.

"ఈ బాధకన్నా త్వరగా మరణిస్తేనే బాగుండు!''

శర్మ హృదయం చిల్లులుపడింది కొడుకు మాటలకు.

''ఆ మాటనకుబాబు! ఇంకెప్పుడు అలా అనకు – నేను వినలేను." అన్నాడు గద్గదస్వరంతో.

''లేబరేటరీలో ఈ శాస్త్రవేత్త ఎన్నో పరిశోధనలు చేశాడు. జగత్ప్రఖ్యాతమైన మందులు కనుక్కున్నాడు. కాని భగవంతుడు ఈయనమీదే పరిశోధనలు చేస్తున్నాడు. దీనికి తట్టుకోగలడా? ఎందు కింత పరీక్ష భగవాన్!" అనుకుంది పద్మ, సజలనేత్రాలను ఈశ్వరుడి ప్రతిమవంక త్రిప్పి.

"నా – న్నా!'' అన్నాడు నీరసంగా భూషణ్.

"ఏం నాయనా?'' అన్నాడు కొడుకు తలమీద చేయి వేసి నిమురుతూ.

"నీ ఎక్స్‌పరిమెంటు ఎంతవరకు వచ్చింది?" అన్నాడు హీనస్వరంతో.

"ఐపోయినట్లే బాబు! ఈ మందుతో నీకు తప్పకుండా తగ్గిపోతుంది. బాధ పడకు."

భూషణ్ మృత్యుచ్ఛాయలా నవ్వాడు! ఆ నవ్వువెనక నిరాశల అగాధాలు కనిపించినయి శర్మకి.

"భూ–ష–ణ్!" అన్నాడు కొడుకు ముఖంలోకి ఆదుర్దాగా చూస్తూ.

"ఇదివరకు ఎన్నిమందులు కనుక్కొన్నావు? అవేమైనయి నాన్నా; ఇదీ అంతే–" అన్నాడు.

అతని మాటల్లో ఆశ ఆరిపోయింది.

"కాదు! దీనితో తప్పకుండా తగ్గిపోతుంది. నా అరవైసంవత్సరాల అనుభ

వమూ, మేధాశక్తీ. ఈ మందులో రంగరించాను నీమీద నాకున్న ప్రేమ ఈ మందులో కుమ్మరించాను. నీకోసరం దీన్ని సృష్టించాను నాలుగురోజులు నిద్రాహారాలు మాని ఈ మందు కనుక్కొన్నాను. దీనితో తప్పకుండా నయమైపోతుంది!" అన్నాడు దృఢవిశ్వాసంతో.

"అలా నయమైపోవాలనే మా అభిలాష ప్రొఫెసర్! భూషణ్ త్వరలో కోలుకుంటారు. మీరు ఆవేశపడకండి," అంది పద్మ ఓదారుస్తూ.

"థాంక్యూ పద్మా! నీవింత సేవ చేస్తున్నందుకు మేము నీకు ఋణపడి వున్నాము," అన్నాడు శర్మ, ముఖంమీది స్వేదబిందువులను తుడుచుకుంటూ.

"పద్మా, భూషణ్ కి మందు ఇచ్చావా?"

"ఇచ్చాను! కాని ఆహారం తీసికోలేదు."

"ఎందుకని?"

"ఆ బ్రెడ్ నాకు సయించటంలేదు నాన్నా పాలు తీసికున్నాను" అన్నాడు భూషణ్.

శర్మ లేచి కోటువేసికుంటూ "భూషణ్! నేను లాబ్ కి వెళుతున్నాను. విశ్రాంతి తీసికో నాయినా!" అన్నాడు.

భూషణ్ మాట్లాడకుండా కళ్లు మూసికొని పడుకున్నాడు.

"పద్మా, డాక్టరు వస్తే లాబ్ కి రమ్మని చెప్పు. ఆ క్రొత్తమందుని గురించి మాట్లాడాలి!" అన్నాడు శర్మ కారు స్టార్ట్ చేస్తూ.

"అలాగే సార్!"

"ఏమిటో పద్మా, లేబరేటరీలో వున్నా మనస్సంతా ఇక్కడే వుంటుంది. నే నేం చేస్తున్నా నా కళ్ళల్లో వాడే మెదులుతుంటాడు ఈ పరిశోధన ఇంకా ఎన్నాళ్ళో ఏమిటో?" అన్నాడు శర్మ నిట్టూరుస్తూ.

పద్మ మాట్లాడలేదు. తల వంచుకుని వెనక్కి తిరిగింది

ఒక్కసారి ఆలోచనలు ముసురుకున్నాయి ఆమెని.

ఇన్నేళ్ళ జీవితసమరంలో మిగిలిందేమిటి? విజయమా? చీకటా? వెలుగా? ఏదీకాదా? ఏది శాశ్వతం? ఏది అశాశ్వతం? దీనికి జవాబు ఒకటే. ఏది అశాశ్వతం కాదో అదే శాశ్వతం! కోటానుకోట్ల మానవులతో ఎన్ని అనుభవాలు? ఎవరి అనుభవం వారిది. ఎవరి దుఃఖం వారిది. ఈ దుఃఖమంతా ఒకటే – దానికి మూల కారణములు ఒకటే – మోహం!

ఇన్నాళ్ళ గతం కన్నుమూసి తెరిచేసరికి మాయమైపోతున్నది.

చీకటి దుప్పటిముసుగు పెట్టుకుని నిద్రపోతున్నది – భవిష్యత్తు కంటికి కనిపించి అందని పొగలాగ.

ఇప్పుడు లభించిన వేమిటి?

చిన్నాభిన్నామై మంచుబిందువులవలె అణువుల రూపంలో ఒకటొకటిగా జారిపోతున్న కాలబిందువులు! ఏది పట్టు

కుందామన్నా అందటంలేదు. అంతులేని గతంలో కలిసి చరిత్ర ని వృద్ధి చేస్తున్నాయి

"ప - ద్మా!"

పద్మ త్రుళ్ళిపడింది ఈ వైరాగ్య ములోపడి భూషణ్‌ని మరిచిపోయింది

"సార్!" అంది త్వరత్వరగా అతన్ని సమీపిస్తూ.

"నా...న్న ..వె. ళ్ళ. పో ... యా రా?"

"ఇప్పుడే వెళ్ళారు మీ కేమైనా కావాలా?"

"ఏమీవద్దు కాని పద్మా! ఈక్రొత్త మందువల్ల నయమౌతుం దంటావా?" అన్నాడు జాలిగా.

పద్మ అతని ముఖంలోకి చూసింది అతని చూపులు ఆమె కళ్ళల్లో గ్రుచ్చుకు న్నాయి ఆమె హృదయం అతని కన్నీ టితో మండిపోయింది

"తప్పకుండా తగ్గిపోతుంది." అంది ధైర్యంచెబుతూ

"ఎలా? నీకు జోస్యం తెలుసా?"

పద్మ నిట్టూర్చింది

"చెప్పు పద్మా!" అన్నాడు జాలిగా

పద్మముఖం కన్నీ టి తో తడిసి పోయింది

"ఏం చె ప్ప ను?" అంది రుద్ధ కంఠంతో

"పోనీ ఒకపని చేసిపెట్టగలవా?" అన్నాడు అతికష్టంమీద

"చె - ప్పం - డి."

"సుమిత్ర నిక్కడికి తీసికురాగలవా?" అన్నాడు అక్షరాలు తూచిపలుకుతూ

"సుమిత్రనా?" అంది ఆశ్చర్యంగా

ఆమెలో తుఫాను చెలరేగింది

"ఎవరికీ చెప్పకు పద్మా, నా సుమిత్రని నా దగ్గరకి తీసుకురా!" అన్నాడు మాట లను కూడదీసికుంటూ

భావ విహ్వాలతకు అతను వూగి పోయాడు

"ఎలా? ఆమె రాదు." అంది పద్మ

"తప్పకుండా వ స్తుం ది పద్మా సుమిత్రకి నే నంటే అమితమైనప్రేమ ఈ సమయంలో తప్పకుండా వస్తుంది"

అతని కంఠం భాష్పావరుద్ధమైంది

పద్మా కాళ్లు బరువెక్కాయి అతని హీనస్వరాలు ఆమెనరాల్ని తెగనిరుకుతు న్నాయి ఆమె ధైర్యాన్ని కోల్పోతున్నది

"వె ళ్ళ . వా ప . ద్మా?"

పద్మ నిట్టూర్చింది ఆమెకు వెళ్ళా లని వుంది కాని ఎలా వెళ్ళాలి? ఆమె వివాహితురాలు ఏ అదృశ్యశక్తి వీ రిద్దరినీ దూరం చేసిందో ఆ శక్తి మళ్ళీ వీళ్ళని కలుపుతుందా? ఆరోజే వీళ్ళకి వివాహ మైవుంటే?

ఇవన్నీ రాలిన ఆశలు!

"ప-ద్మా!" అ న్నా డు నీరసంగా నిట్టూరుస్తూ భూషణ్

కన్నీటి యవనికలోంచి అతన్ని



యు వ



"పండగపూట నీ వంటకంలో ప్రతీదీ మామూలుకన్న మరికొంత రుచికరంగా వుంటుంది...చీమలూ, దోమలూ, యిసుకా...ప్రతీదీ !"

చూసింది. అసలే శల్యమై పక్కకంటుకుపోయిన భూషణ్ మరింత అస్పష్టంగా మసకమసకగా కనిపించాడు.

పద్మ మనస్సు శకలమైపోయింది! ఆమెకు చైతన్యాన్ని కోల్పోతున్నట్లనిపించింది. వెళ్ళటమా మానటమా అనే సందిగ్ధావస్థలో పడింది.

అతని జీవితం ఒక కలతనిద్ర! తీయనికలల మూసలో అతను భవిష్యత్తు నిర్మించుకున్నాడు. కాని ఈనాడు ఆశలన్నీ రాలిపోగా, జీవితపు వృక్షంక్రింద విలపిస్తున్నాడు. ఆశే లేకతేపో భవిష్యత్తేముంటుంది.

"పద్మా!" అన్నాడు కంపిత స్వరంతో.

పద్మ కల కరిగిపోయింది. అతని వంక చూసింది. అతని ముఖంనిండా ప్రకృతి విషాదం వెదజల్లింది.

"ఆమె వస్తారా?" అంది అతని లోని శూన్యాన్ని చూస్తూ.

"ఎందుకురాదు పద్మా? నా కిక్కడ చాల 'సీరియస్'గా వుందని చెప్పు. చివరిసారి తనని చూడాలని వున్నదని

చెప్పు. ఒక్కసారి కనిపించమను, చాలు. ఎవరూలేని ఏకాంతప్రదేశానికి పోయి ఆమె వచ్చేవరకు నా జీవనవీణని శృతి చేస్తూ వుంటానని చెప్పు - ఇది నా చివరికోరిక! ఇక కొద్దిసేపట్లో అంతం కాబోయే నా హృదయపు చివరిచప్పుడును ఒకసారి వినమను. పద్మా!-ప్లీజ్- నా కోసరం! నా జీవశక్తులన్నీ కర్పూరంలా హరించిపోతున్నాయి. నేనింకా ఎంతోసేపు బ్రతుకను..." అన్నాడు వగరుస్తూ.

పద్మ చలించిపోయింది.

ఇంకా నాతో దాగుడుమూత లాడుతున్నావా? ఈ సమయంలో ప్రతినిమిషము అమూల్యమైనది తెలుసా? మరణము అతిక్రూరమైంది. ఒక్కక్షణం కూడ కొసరువేయదు. వెళ్ళిరా- విష్‌యు గుడ్‌లక్-" అన్నాడు జాలిగా బ్రతిమాలుతూ. పద్మకి తప్పలేదు.

"మరి మీరు?" అంది సందేహిస్తూ.

"ఏం? నా కేం?"

"ఒంటరిగా ___"

అతను బాధగా నవ్వాడు.

"పరవాలేదు పద్మా! నేను కొంచెంసేపు రెస్టు తీసుకుంటాను - ఆతర్వాత అంతా విశ్రాంతే! త్వరగా రా!" అన్నాడు జీరపోయిన గొంతుతో.

పద్మకి తెలుసు అతని పరిస్థితి. ఇది ఆతని చివరికోరిక. ఏవిధంగా తీసుకున్నా ఈ కోరికలో అన్యాయము, అసహజము ఆమెకు కనిపించలేదు. బహూశ ఇదే చివరిఆశ! అది సత్యంకన్నా తీవ్రమైనదిగా కనిపించింది. రాత్రివస్తే పగలు కోసరం, పగలు వస్తే రాత్రికోసరం విలపించటమే అతని జీవితానికి ధ్యేయం!

సుమిత్ర వివాహంరోజున ఇక్కడ భూషణ్ ఎలాంటిస్థితిలో వున్నాడో పద్మకి తెలుసు. పిచ్చెక్కి, తనూ సుమిత్రా కలిసితీయించుకున్న ఫొటోలను తగులబెట్టేసిన భూషణ్‌ను ఆమె ఎలా మరిచిపోగలదు?

"పిచ్చివాడవటంలో ఆనంద ముంది. కాని అది పిచ్చెక్కినవాడికే తెలుస్తుంది!" అన్నాడు ఆరోజున. ఆమాటలు ఇంకా పద్మగుండెల్లో గింగురుమంటూనే వున్నాయి. ఉన్నదంతా తన పరిశోధనల కోసరం ఖర్చు చేసి ఈనాడు బికారి అయిన శర్మ మేధాశక్తి సుమిత్ర తండ్రికి తెలీదు. శర్మడబ్బుతో చదువుకుని పైకి వచ్చివాళ్ళెందరో వున్నారు. సుమిత్ర శర్మదగ్గరే చదువుకుంది- ఆయన డబ్బుతో కాకపోయినా!

"వెళ్ళిరా పద్మా! ఇంకా ఆలస్యం చేయకు!" అన్నాడు నిశ్శబ్దాన్ని ముక్కలు చేస్తూ.

పద్మ వెళ్ళబోతూ అతన్నిచూసింది. జీవితంలోనూ, మహా విషాదంలోనూ వైరుధ్యం పొందిన అస్తమయం ఈస్థితి. ఈ కోరిక కూడ ఎండమావులలోని నీటికోసరం అన్వేషించటంవంటిదేనా!

"పద్మా."

పద్మ ఆలోచనలు ఎగిరిపోయాయి

"కాని అత నుంటే_" అంది అర్థోక్తిలో ఆగి

"ఎవరు?" అన్నాడు విసుగ్గా

"సుమిత్ర భర్త"

"ఉండడు. ఆఫీసుకు వెళ్ళిపోయి వుంటాడు"

"సరే. నా ప్రయత్నం నేను చేస్తా"

ఒక వేడి నిట్టూర్పు జారిపోయింది

కన్నీటి తెరగుండా ఆమె నిష్క్రమణాన్ని చూస్తూ పడుకున్నాడు భూషణ్_ దైన్యానికి ప్రతిరూపంలా

## 2

భూషణ్ అటునుంచి ఇటు పొర్లాడు

ఇంట్లో తనుతప్ప ఎవరూ లేరు శూన్యంగా వుంది

భావాల సంఘర్షణ ఆగిపోయాక మనస్సు కాస్త తేలికపడింది

అతని కెందుకో భయంవేసింది!

ఈ ఒంటరి సమయంలో మరణిస్తే?

గడియారం బరువుగా ఉచ్ఛ్వాస నిశ్వాసలు జరుపుతున్నది

బెడ్‌మీద పడుకున్న భూషణ్‌కి ఏమిటోగా వుంది. నిరాశ, నిస్పృహ, విరక్తి ఎక్కువైనయి.

ఏంచేస్తే పరిపూర్ణత సిద్ధిస్తుంది? ఏంచేసి నిండుతనాన్ని సాధించగలడు?

జీవితంలో అత నెంతో అమూల్యమైన వస్తువుని పోగొట్టుకున్నాడు

ఎప్పుడు గతాన్ని తలుచుకున్నా ఈ అనుభవం పదునుగా గుచ్చుకుంటుంది

చైతన్యంతో విలసిల్లే మనస్సు జడత్వాన్ని పొంది బరు వెక్కుతుంది

ఈ అంతర్వేదన ఎక్కడికి తీసికుపోతుందో! ఈ భయంకరమైన తలపుల లోనే తిరిగి అదృశ్యమైపోదా మనుకున్నాడా?

ఏవిధంగాను సుమిత్రని పొందలేడు

ఎవరు గీసినా తనకీ, ఆమెకీ హద్దులేర్పరిచారు వాటిని ఇద్దరూ దాటలేరు

అతనిచూపులు ద్వారంవంకకు తిరిగాయి. పద్మ వెళ్ళి గంటయినా సుమిత్ర ఇంకా రాలేదు

ఏమిటో మత్తుగా వుంది బరువుగా రెప్పలు మూతలు పడుతున్నాయి ఈ విచిత్రభావాలతీరంలో మనస్సు స్నానం చేస్తున్నది జీవితంలో శూన్యం కాపురం ఏర్పరుచుకున్నది ఉండుండి వేదాంతం, అర్థంలేని ప్రహసనంలా జీవితంలో జొరబడుతున్నది

గడియారం కాలాన్ని తిప్పేస్తున్నది

అతని మనస్సులోని చైతన్యం ఆరిపోయింది!

ఏమిటిది?

భయంతో నరాలు వణికిపోయినయి.

సముద్రపుహోరు చెవుల్లో గింగురుమంటున్నది

చెట్టుపైన గూటిని వదలి ఒకపక్షి ఎగిరిపోతున్నది.

అతని గుండెల స్పందనం అతనికి వినబడుతునే వుంది.

'ఇదేమిటి? నేను మరణిస్తున్నానా?'

''ప_ద్మా'' ఉన్న శక్తినంతా కూడ గట్టుకుని అరిచాడు.

కాని అది బయటకు రాలేదు. వచ్చినా ఆ ప్రాంతాలలో పద్మ లేదు. ఇదిజాగ్రద, సుషుమ్నలమధ్య విచిత్రమైన మరో అవస్థ.

ఏం జరుగుతున్నదో తెలియక పోయినా ఏదో జరుగుతుందని తెలిసింది.

మరణం కల జీవితం! ఆకల అయి పోయిందా?

అతని శరీరం తేలిపోతున్నది. చుట్టూ మంచు పేర్చినట్లుగా వుంది. కన పడిన చెట్టు నాశ్రయించుకుందామని క్షణ కాలం పక్షి తచ్చాడినట్లు అతనిమనస్సు తచ్చాడింది.

ఒక మహాతరంగం, ప్రకృతి నగ్న స్వరూపంలా అతనిముందు సాక్షాత్క రించింది.

సముద్రపుహోరు ఎక్కువైంది.

అతని కనులముందు కలల అప్స రోంగనలు భవిష్యత్తుని పిండుతూ నాట్యం చేస్తున్నారు.

ఆకాశంనిండా కారుమబ్బులు పట్టి నయి. ఉండి ఉండి మబ్బుల్ని పట్టుకుని వ్రేళ్ళాడుతూ కనిపిస్తున్నారు మెరుపు కన్నెలు. మహా గాడాంధకారము అతని చుట్టూ అలుముకుంది. అతని శరీరం చుట్టూ చల్లని ఆవిరులు క్రమ్ముకు న్నాయి. ఒక మహాలయస్థితి అత న్నావరించింది.

అతడు జ్ఞానంకోసరం పరితపించి పోయాడు!

''ఏమిటిది?'' నేనేమైపోతు న్నాను?'' బిగ్గరగా అరిచాడు.

అద్దంలో అతని ప్రతిబింబం మసకై పోయింది.

మోడైన వృక్షంలా ఉన్నాడతను తెల్లటి ప్రక్కమీద.

''ప_ద్మా!''

వెర్రిభయంతో కేకపెట్టాడు.

నిశ్శబ్దం వికృతంగా నవ్వింది.

అతను పిచ్చిగా నవ్వినదెన చూశాడు.

అంతములేని కాలం లీలగా కదలా డింది.

''ఎవరు? ఎవరు? ఎవరు?''

వేయిగొంతులతో ఏడ్చాడు.


మనస్సులో మెరపు మెరిసింది.

ఈ అనంత విశ్వలీలలో అతను ఒక ప్రేక్షకుడు కాలపురుషుని కేళీవిలాసము అతని కనులముందు ప్రత్యక్షమైంది.

క్షణంలో చరిత్రహీనుడై పోతు న్నాడు!

ఈ అనుభూతి ఇంతకు ముం దెప్పుడూ కలగలేదు. బరువుగా క్షణాలు అతని జీవితంలోంచి దూసుకుపో తున్నాయి.

అతను కళ్ళు తెరుద్దామనుకున్నాడు. కాని తెరుపడు పడలేదు.




ఇది జీవితంయొక్క క్రొత్తరూపం, క్రొత్త అనుభూతి. ఒకేనిద్రలో ఎన్ని కలలు ఎన్ని అనుభవాలు! ఆ కలలో ఆత్మకి ప్రతిరూపంలా తెల్లటి గాలిపటం ఎగురుతోంది

''భూ_ష_ణ్ !''

అతను కలలోనే ఉలిక్కిపడ్డాడు. అతని మనస్సు సమాధిలోకి జారింది ఎవరు? ఎవరీ పిలిచింది?

''ఎ...వ ..?'' అన్నాడు భయంతో వణికిపోతూ

"నేను నాయనా, నన్ను గుర్తుపట్ట లేదూ?" అంది ప్రశ్నార్థకంగా

''భూషణ్ పరకాయించి చూశాడు ఆదొక సముద్రపు ఒడ్డు ఆ ఒడ్డున గాలిపటం ఎగురువేస్తూ ఒకస్త్రీ కనిపించింది.

"ఎ_వ_రు?" అన్నాడు

ఆమె నవ్వింది. ఇంకా దగ్గిరగా వచ్చింది

"ఎ_వ_ర_మ్మా?" అన్నాడు, ఆమె ముఖంలోకి సూటిగా చూస్తూ

"నేను నాయనా! నన్నే గుర్తుపట్టలేమా?" అంది ముఖంమీదికి వొంగి నవ్వుతూ

ఒకస్పర్శ బాష్పకణంలా వేడిగా వుంది విద్యుద్ఘాతం తగిలినట్లు బాధపడ్డాడు అతని సర్వశక్తులు కర్పూరంలా హరించిపోయినయి అతని జీవిత మహారణ్యంలో కార్చిచ్చు చెలరేగినట్లయింది. అతని ముఖకాంతి క్షీణించిపోయింది. ఆమె తెల్లనిచీర గాలికి అటూ ఇటూ కొట్టుకుంది _ అతని భావాల్లా.

"ను.. వ్వం...టే ?" అన్నాడు ఎక్కడలేని శక్తినీ కూడదీసికుని

"నేను నీ అక్కనినాయనా ! నాపేరు కర్మ." అంది

"క_ర్మా ?" అన్నాడు ఓూష స్వరంతో.

ఆమె అతని ముఖంలోకి చూస్తూ "గుర్తుపట్టావా ? నేను కర్మని_" అంది

"ఎందుకు వచ్చావు ?" అన్నాడు.

ఆమె మరోసారి నవ్వింది

"నీకోసరమే వచ్చాను "

"నాతో నీ కేంపని ?"

"వెర్రివాడా! నీతోకాక నాకింకెవరితో పనుంటుంది ? నేను నీలోంచే ఆవిర్భవించాను " అంది నవ్వుతూనే

"నాలోంచి ఆవిర్భవించావా? ఎలా?" అన్నాడు అయోమయంగా

ఆమె నిట్టూర్చింది.

"ఒక్కసారి వెనక్కి తిరిగి చూడు నేను కనపడతాను నీవు జన్మిస్తూనే నాకు జన్మనిచ్చావు నీవెనుకే నేను నీకు తెలీకుండా నడిచాను. నీ ప్రతి అనుభవానికీ నేను కరణమైనాను క్రిందటి జన్మలోని 'సీపు' పాపురేఖలు దిద్దుకున్నావు నేను లేకపోతే నీవులేవు ఇప్పటికైనా అర్థమైందా నేనెవరో ?" అంది అతని ముఖంమీదకి వొంగి

భూషణ్ చూపులు కాలంతో మిళితమైనయి ఒక్కసారి భయంతో నిట్టూర్చాడు ఒక భయంకరమైన ఉన్మాదస్థితి అతన్నావరించింది

"వీళ్ళు తెలుసా ? చూడు_"

భూషణ్ తలెత్తి చూశాడు

"ఎవరు ?"

"పిల్లల్నయినా గుర్తుపట్టగలవా ?" అంది కర్మ నవ్వుతూ

"పి...ల్ల...లు" అన్నాడు వగరుస్తూ

అతని ఆలోచనలపక్షులు రోదసిలోకి ఎగిరిపోతున్నాయి

"నీ పిల్లల్ని నీవే గుర్తుపట్టలేవా నాయనా ?"

"వీళ్ళు నా పిల్లలా ?" అన్నాడు గాద్గదికంగా

"అవును నాయనా! వీళ్ళని మరోసారి చూడు తెలుస్తుంది వీడు నీకొడుకు. వీడిపేరు 'మంచి' ఇది నీకూతురు దీని పేరు 'చెడు' వీళ్ళిదర్నీ ఇన్నాళ్ళూ నాలో దాచుకున్నాను నీకోసరం..." అంది నిట్టూరుస్తూ

"ఇప్పుడెందుకు తీసుకువచ్చావు?"

"చెప్పేనుగా నాయనా నీకోసరం_"

"నా కోసరమా ?"

' నీ స్మృతికి చిహ్నంగా వీళ్ళు చిరంజీవులై ఇక్కడే వుంటారు నిన్ను వెంబడించి నేను వస్తాను."


"నన్ను తీసికుపోతావా? ఎక్కడికి?"

"ఈ సముద్రపు ఆవలి తీరానికి "

"అక్కడేముంది ?"

"మరో క్రొత్తరూపం."

"ఎవరికి ?"



"ఆ మనిషి ఎవరు ?"

"ఆ ప్రశ్న వేయకు మైడియర్ ! నీ వెవరో అతనికి నచ్చచెప్పటానికి నాకు అరగంట పట్టింది."

"నీకు."

"మరి నీవు ?"

"నేను నీకు కనిపించను. అయినా ఆ క్రొత్తరూపానికి మూలం నేను."

"నీ వేమిటో వింతగా మాట్లాడు తున్నావు. నాకు భయంగా వున్నది. నీ వెవరు ? సూటిగా చెప్పు. నీవు కరుణా మయివే అయితే నీ నగ్నరూపాన్ని ఒక్కసారి నాకనులముందు ప్రదర్శించు," అన్నాడు జాలిగా.

ఆతని గుండెల్లో సృష్టి పుటలు విప్పుకుంది.

"నా నిజస్వరూపం నీవే నాయనా. నీ ఇద్దరి పిల్లల సంయుక్త సమగ్ర స్వరూపాన్నే నేను. వీళ్ళు లేకపోతే నేనులేను. నీగతాన్ని తిరగేస్తే నేను కనపడతాను," అంది అతనిమీదికి వొంగి. ఆమె ముఖం లోకి చూశాడు. ఆమె ముఖంలో అతని గత అనుభవాలు వేలకొద్దీ కనబడినయి.

"నాకు గతమంటే భయం ! కల్లో కూడ దాన్ని తలవను —"

"పోనీలే."

"అయితేసరా ! ఆ గాలిపట మేమిటి ?"

"ఇది నీదే ! ఇన్నాళ్ళు నేను ఎగ రేశాను. ఇక దీనిపని అయిపోయింది."

"అంటే ?"

"దారంలో బలం అయిపోయింది. ఇంకా ఎంతోసేపు ఎగరదు. రా, పోదాం !"

"ఎక్కడికి?" అన్నాడు భయంగా.

"ఎక్కడికో ఇందాకే చెప్పాను."

"క్రొత్త రూపంలోకేనా? అదెలా వుంటుంది?"

"అప్పుడే తెలియదు."

"అది క్రొత్త ప్రపంచమా?"

"కాదు."

"మరి క్రొత్త రూపమెలా వస్తుంది?"

"చెప్పానుగా నాయనా? ఈ క్షణంతో నీ లోని నేను అంతరించి పోయాను. ఈ తెర తొలగించి విశ్వ లీలా రహస్యాన్ని నీకు చూపెట్టటానికే నిన్ను బంధవిముక్తుడ్ని చేస్తున్నాను. పద, పోదాం."

"విముక్తా?"

"విముక్తే! ఈ మమతా బంధాల వలలో నీవు చేపలా కొట్టుకున్నావు గిల గిలా. ఈ క్షణంతో నీ బాధలు, అనుభ వాలు, సుఖసంతోషాలు— అన్నీ సరి. నీకు ప్రతిరూపాలైన ఈ పిల్లలు ఈ విశ్వంలో నీ వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తూ వుంటారు."

"ఈ పిల్లలు—?" అన్నాడు అర్థో క్తిలో ఆగి.

"నీ చుట్టూ పకృతిలోని మార్పులే ఈ పిల్లలు. ఇప్పటికైనా నిన్ను నీవు తెలుసుకో."

పెనుగాలికి గాలిపటం ఇష్టం వచ్చి నట్లు కొట్టుకుంటున్నది.

అతనికి కొద్దిగా తెలివి వచ్చింది. పరిస్థితి అర్థమైంది.

"నాన్నా! పద్మా! సు—మి..."

ఎవరూలేరు.

శూన్యగృహం నవ్వుకుంది.

"నన్ను తీసుకుపోతావా అక్కా?" అన్నాడు దీనంగా.

"అవున్నాయనా."

"ఇంకా ఎంత సేపట్లో?"

"అయిపోవచ్చింది. ఇంకా కొన్ని క్షణాలలో—"

"నీతో రావటానికి సిద్ధమే. నాకూ ఇక్కడ వుండాలని లేదు. కాని— అక్కా, ఒక్కకోరిక వుంది. కాసేపు నిలు చోవూ?" అన్నాడు ప్రతిమాలుతూ.

కర్మ చిరునవ్వు నవ్వింది.

"నా సుమిత్రని చూడాలి. ఒక్క క్షణం ఆగు—"

"అదే నాయనా, మళ్ళ పొరపాటు పడుతున్నావు. బంధాలను త్రెంచివేస్తా నని చెప్పాను. నువ్వంటే నాకు ప్రేమ వున్నది. నీ వెవరికీ అపకారం చేయలేదు; తెలియక చేసినా అది కొద్దే! అందుకే ఈ పిల్ల ఎక్కువరోజులు బ్రతుకదు. ఉండేది నీ కొడుకే. అయినా ఆయుష్య మీయటానికి నా కధికారం లేదు."

భూషణ్‌కి మాట రాలేదు. అతని నోరు మూగబోయింది.

ఒక్కసారి అతనికి బాహ్యస్మృతి కలిగింది. మెల్లగా కళ్ళు తెరిచాడు. ద్వారంముందు ఇద్దరు స్త్రీలు నిలబడి వుండటం అతనికి లీలగా ఛాయగా కని పించింది.

అతను ఆత్రుతతో లేవబోయి విఫలు డైనాడు.

ఒక స్త్రీ అతన్ని త్వరత్వరగా సమీపించింది.

అత నామెతో ఏదో చెప్పబోయాడు. కాని ——

అతని కనులు మూసుకుపోయినయి.

అతని చుట్టూ వికృతధ్వనులు— రాలుతున్న పండుటాకుల సవ్వడి— చంద్రుడు లేని రాత్రి — నక్షత్రాల మయమైన ఆకాశం — నిర్మలంగా మెల్లగా ఒడ్డుకు వచ్చి తాకి వెనక్కి మరలే కెరటాలు— ప్రశాంతమైన వాతావరణం—

గాలికి గిజగిజ కొట్టుకుని ఆరిపోయింది దీపం.

కర్మ అతని చేయి పట్టుకుంది.

ఆమె చేతిలోని గాలిపటం తెగిపోయింది.

అతని తల వ్రాలిపోయింది.

కాలదేవత ఆఖరి కన్నీటిబొట్టు రాలిపోయింది!

3

"ప...ద్మా!" అంది శోకభారంతో పద్మ మీద వ్రాలి సుమిత్ర.

అంతా అయిపోయింది సుమిత్రా. పాపం, చివరికోరికకూడ తీరకుండానే పోయాడు. ఇలాంటి దురదృష్టవంతులు ఎందుకు జన్మిస్తారు?" అంది తెల్లటి దుప్పటి కప్పేస్తూ పద్మ.

"అత నెప్పుడూ దురదృష్టవంతుడే. ఈ చివరిక్షణంలోకూడ దురదృష్టం అతన్ని విడిచిపెట్టలేకపోయింది! పద్మా! నే నిక్కడ ఉండలేను; ప్లీజ్, నన్ను పంపు." అంది వెక్కి వెక్కి ఏడుస్తూ.

పద్మ ఆమెను దగ్గరికి లాక్కుని "సు...మి...త్రా!" అంది ప్రేమగా.

సుమిత్ర ఏ పరిస్థితిలో వుందో పద్మకూడ అదేస్థితిలో వుంది. ఇద్దరి గుండెల్లోనూ సప్తసముద్రాలతో సమానమైన దుఃఖం వుంది. ఇద్దరికీ నోట మాట రావటంలేదు.

బ్రహ్మాండమైన నిశ్శబ్దం ఇద్దరి గుండెల్లోనూ చోటు చేసుకొంది. కాని అంతకన్నా ఎక్కువగా ఇద్దరి హృదయాలలోనూ పెనుతుఫాను రేగుతోంది.

భయంకరమైన తుఫానులో పడవలా సుమిత్ర మనస్సు వూగిపోయింది.

ఇంతకు ముందుదాక జీవించివున్న భూషణ్ మీద రకరకాల ఆలోచనలు ఒంటెల బారులా నడుస్తున్నయి. ఆమె కన్నులగిన్నెలు నీటితో అక్షయమైనయి.

సుమిత్ర భరించలేక గవాక్షంగుండా బయటకు చూస్తూ నిలబడింది. కాని భూషణ్ ఆమె ప్రతి కన్నీటిబొట్టులోంచి జారిపోతున్నాడు అతను. ఆమె కలలలో జీవించాడు. తన చిరునవ్వుల పూవులతో ఆమె జీవితాన్ని నవవసంతం చేశాడు ఒకనాడు.

అతన్ని గురించిన జ్ఞాపకాలు ఎన్ని? మానవుడికి గతాన్ని మరిచిపోగల

శక్తి వుంటే ఎంత బాగుండేది? సుమిత్ర దుఃఖాన్నాపుకోలేకపోయింది. ఆమెకు స్పృహ పోయేటట్లనిపించింది.

మనస్సు దిటవు చేసికుని –

యజ్ఞార్థాత్కర్మణోన్యత్ర
లోకోయం కర్మబంధనః
తదర్థం కర్మకౌంతేయ
ముక్తసంగ స్సమాచర–"

అని గీతాశ్లోకం చదువుకుంది.

యజ్ఞార్థమైన కర్మ అంటే – ఈశ్వరునికొరకు చేయు కర్మ తప్ప మిగిలిన ఇతర కర్మలన్నీ దుఃఖాన్నే కలిగిస్తాయి.

తన వివాహసమయంలో భూషణ్ ఈ శ్లోకాన్నే బహుమతి ఇచ్చి కళ్లు తెరిపించాడు.

ప్రేమకు నిజస్వరూపం త్యాగమే నని నిరూపించాడు. ఆ త్యాగాన్ని తను చేసి, తన చేత స్వీకరింపచేసి, మరో మెట్టు పైకి వెళ్ళాడు. నిస్సంశయంగా భూషణ్ అమరుడు. అతని కోసరం విలపించటం అవివేకం! ఈనాడు మిగిలినవి అతన్నిగూర్చిన మంచిమాత్రమే! ఈ అనుభవాలు మాత్రమే!

ఆమెకు జీవితాన్ని ప్రకాశవంతం చేసే కర్తవ్యం గోచరించింది.

''ప–ద్మా, ప్రొ–ఫె–స–ర్–కి– ఫోన్– చే–యి!" అంది.

''ఎలా? ఈ వార్త నేను చెప్పలేను. ఒక్కసారిగా ఈ మాట వినగానే ఆయన హార్ట్ ఆగిపోవచ్చు– సుమిత్రా, నా కళ్ళ ముందు, నా చేతులమీదుగా ఎందరో వ్యక్తులు పోయారు. ఏ రోజూ నేను దుఃఖపడలేదు. ఇది నా కలవాటయిపోయింది. కాని ఈ రోజు నేను ధైర్యాన్ని కోల్పోయి బలహీనురాలినయ్యాను. దుఃఖాన్నాపుకోలేకపోతున్నాను. ఇదంతా ఎందుకోసరం? ఈ దుఃఖమెందుకు సృష్టింపబడింది?" అంది ఆవేశంతో పద్మ.

''సుఖంకోసరం దుఃఖం సృష్టింపబడింది పద్మా! ఈమాట భూషణే అన్నాడు." అని వెళ్ళి ఫోన్ తీసి ''ప్రొఫెసర్, ఒకసారి త్వరగా రండి," అంది.

"వెంటనే వస్తున్నాను. భూషణ్ ఎలా వున్నాడు?"

సుమిత్ర హృదయం బరువెక్కింది. మాట్లాడలేకపోయింది.

''పద్మా, భూషణ్ కేమైంది?" అన్నాడు కంగారుగా శర్మ.

సుమిత్ర తేరుకుని "నేను పద్మని కాను, సుమిత్రని. భూషణ్ బాగానే వున్నారు. మీరురండి. మిమ్మల్ని చూడాలంటున్నాడు." అంది.

"ఆల్‌రైట్, వెంటనే వస్తున్నాను. మందు తయారైంది! సుమిత్రా! నువ్వక్కడే వున్నావా? భూషణ్ ఏమన్నాడో తెలుసా? ఈమందుకి 'సుమిత్ర' అని పేరు పెట్టమన్నాడు. నీవు మరణిం




చినా నీ పేరు మరణించదమ్మా. చూశావా, నీ వంటే ఎంత ప్రేమో?— పోనీలే— అవన్నీ ఎందుకు? మరిచిపో వాల్సినవాటిని జ్ఞాపకం చేసుకోటంకూడ బాధాకరమే! నువ్వు డాక్టరుకి ఫోన్ చేయి. వెంటనే రమ్మను," అన్నాడు శర్మ. ఈ మాటతో సుమిత్రకి దుఃఖం పొంగివచ్చింది.

"అలాగే!"

సుమిత్ర ఫోన్ పెట్టేసి పద్మవంక తిరిగింది.

"ప—ద్మా!"

పద్మ పలకలేదు. వెక్కి–వెక్కి ఏడుస్తూ నిలబడింది.

"పద్మా! ప్రొఫెసర్ శర్మ వస్తున్నారు. నేను వెళ్ళిపోవాలి. ఆయనకి నా ముఖం చూపలేను," అంది త్వరత్వరగా మాటలు కూడదీసుకుని.

పద్మ జవాబు చెప్పలేదు. నీళ్ళు చిందిన కళ్ళతో సుమిత్రవంక చూసి వూరుకుంది. సుమిత్ర పద్మ జవాబుకి ఆశించలేదు. మెల్లగా వెళ్ళి భూషణ్ పాదాలమీద తలపెట్టి—

"మనఇద్దరి జీవితాలు కలవకపోయినా ఈవియోగాన్ని భరించలేకపోతున్నాను. మనం భగ్నప్రేమికులం. అయినా ప్రేమ యొక్క స్వచ్ఛమైన రూపాన్ని నాకు చూపావు. నేను నిన్ను కోల్పోయింది భౌతికంగా మాత్రమే. ఇప్పుడు నేను నాలో జీవించటంలేదు. నా జీవితంలో అవాస్తవికం ప్రారంభమైంది. ఈ లోటు వచ్చే జన్మలోనైనా తీరుతుందని ఆశిస్తాను. ఈ దృశ్యాన్ని చూసినాకూడా నా గుండె ఆగిపోలేదంటే, అది నాకు నిర్వచించలేని దురదృష్టమే అవుతుంది. బాహ్యప్రపంచాన్నిబట్టి మానవుడు వ్యక్తిత్వం ఏర్పరుచుకుంటాడు. కొందరు జన్మతో గొప్పతనాన్ని సంపాదించు

కుంటారు. వారు దైవత్వాన్ని తమలో ఆపాదించుకుంటారన్నమాట. కొందరు నీలా జీవితాన్ని వ్యయపరిచి గొప్పవారవుతారు. ఈ గొప్పతనమే నిన్ను మాలో చిరంజీవిగా నిలుపుతుంది. చివరి స్పందనమువరకు మా గుండెలలో నీకు ప్రాణం పోస్తుంది. నీవు మరణించలేదు భూషణ్! నీకు మరణం లేదు," అంది కంపితస్వరంతో.

పద్మ దగ్గరగా వెళ్ళి "సుమిత్రా!" అంది ఆర్ద్రకంఠంతో.

సుమిత్ర ఎంత ప్రయత్నించినా దుఃఖా న్నాపుకోలేకపోయింది. ఆమె గుండెల్లో బాధకి రూపకల్పన జరిగింది. ...ట ముఖాని కడ్డం పెట్టుకుని పరుగెత్తి వెళ్ళిపోయింది.

సుమిత్ర వెళ్ళినదెస చూస్తూ నిలబడిపోయింది పద్మ–వికలమైన మనస్సుతో.

"పద్మా! భూషణ్ కెలావుంది?—" అంటూనే ఆ దృశ్యం చూసి నిర్విణ్ణుడైనాడు శర్మ.

"భూ...ష...ణ్! న...న్ను... వి...డి...చి... వె...ళ్ళి...పో... యా...వా?'' అంటూ కొడుకుమీదబడి విలపించసాగాడు.

"ఊరుకోండి," అంటూ పద్మ ఎంత ఓదార్చినా ప్రయోజనం లేకపోయింది.

ఎన్ని ఆశలు పెట్టుకున్నాడు కొడుకు మీద? అతని గొప్పతనాన్ని చూసి మురిసిపోయాడు. జీవితంలో ఓడిపోయినా, వెంటనే కోలుకున్న భూషణ్ మానసికశక్తికి శర్మ మురిసిపోయాడు; గర్వపడ్డాడు. భూషణ్ లేని శర్మ అంటే దీపం ఆరిన ప్రమిద అన్నమాటే! పక్షులులేని పంజరమన్నమాట. ఎంత గొప్ప శాస్త్రవేత్తయినా ఆయనలో రక్తం, మాంసం, స్వార్థం, ప్రేమా... అన్నీ పెనవేసుకున్నాయి. ఈ క్షణంలో ఆయన వాటి కతీతుడు కాలేకపోయాడు. అజ్ఞానానికి లొంగిపోయాడు. మానవాతీతమైన శక్తి కొట్టిన ఈ దెబ్బకి తట్టుకోటం ఇప్పటికిప్పుడు సాధ్యంకాదు. మొదలు నరికిన వృక్షమే అయినాడు శర్మ.

దీర్ఘనిద్రలో మునిగిన కుమారుని లేపటానికి చేస్తున్న ప్రయత్నంలా అతని మీదపడి వెక్కి–వెక్కి ఏడుస్తున్నాడు.

ఇంతవరకు శర్మ ఎన్నో మందులు కనుక్కున్నాడు. ఎన్నో రహస్యాలు వెలికిదీశాడు. ఆయన కిప్పుడు దుఃఖం నుండి విముక్తి తెలియలేదు. కొడుకు పోవటంతో ఆయన జీవితం శూన్యమే అయింది. ఆయన నిగ్రహాన్ని కోల్పోయాడు. కర్తవ్యాన్ని మరిచిపోయాడు. దేవుడు చేసిన క్షమించరాని అపరాధము ఇది. దీన్ని తట్టుకోలేకపోతున్నాడు.

ఒకవిధంగా చెప్పాలంటే భూషణ్ శర్మకి ఆదిమధ్యాంతాలు అన్నీ తనే అయినాడు. శర్మ ఆత్మకి ప్రతిరూపం భూషణే!

దేవుడు పన్నిన పద్మవ్యూహంలో చిక్కుకున్నాడు. లోపలికి పోయాడు గాని బయటికి రాలేకపోయాడు

పద్మ అనుకుంది —

"మానవుడి చదువు, మేధ – ఇవేవీ అతన్ని సంస్కరించలేవు మానవుడి అనుభవాలే అతన్ని సంస్కరిస్తాయి"

'మీరే ఇలా అధైర్యపడితే ఎలా? లేవండి. ప్లీజ్! ఉద్రేకపడకండి." అని ఓదారుస్తూ పద్మ.

"ఇంకా ఏం చూసుకుని బ్రతకను. పద్మా? నేను జీవితంలోని అన్ని రంగాలలోను ఓడిపోయాను ఈ దుఃఖమే పామై కాటువేస్తున్నది నేనిక బ్రతకను నాకు బ్రతికాలని లేదు – జీవచ్ఛవాన్ని నేను—" అన్నాడు రుద్ధకంఠంతో.

"మీరే అలా నిరాశపడితే ఎలా? మీరు బ్రతికేది మీకోసరంకాదు, మా కోసరము..."

"పద్మా, ఎన్నిమందులు కనుక్కున్నాను వాడికోసరం! కాని ఏం ప్రయోజనం? మృత్యువు వాడ్ని కబళిస్తుంటే చూస్తూ వూరుకున్నాను – ఇంత సమీపంగా మరణాన్నెప్పుడూ చూడలేదు పద్మా!'' అన్నాడు ఏడుస్తూ.

శర్మ లేచి బీరువా తీశాడు పద్మ త్రుళ్ళిపడింది.

"ప్రొఫెసర్! ఏమి టిది?"

"నా జీవితాని కంతం చూద్దామనుకుంటున్నాను."

"శ—ర్మ—గా—రూ!"

"ఇది మానని గాయం పద్మా! నే నెలా భరించగలను? ఈ ఆవేదనల మహారణ్యంలో నాకు దారి చూపగలిగింది ఒక్క మృత్యువే పద్మా మృత్యువే దీనికి మందు"

"నిరాశ అలా అనిపిస్తుంది. అంత మాత్రాన మీ వ్యక్తిత్వాన్ని చంపుకుంటారా? ఇంత జ్ఞానహీను లయ్యారేం ప్రొఫెసర్?"

శర్మ బాధగా నవ్వాడు.

పద్మ పొటాసియం సైనెడ్ సీసాను బీరువాలో పెట్టి తాళం వేసింది.

శర్మ చేతులు జోడించి ఈశ్వరుడి వంక చూస్తూ —

"ఓ ప్రభూ,
నా జీవితం నీ లేబరేటరీ,
అందులో అయిపోయింది బేటరీ!
క్షణక్షణం నీ విచిత్ర ప్రయోగాల
కేళీ విలాసాలతో ఆనందిస్తావు!
సుఖదుఃఖాల రసాయనాలు కలిపి
దేన్ని సాధిస్తావు?
నిముష నిముషము ఇందులో
పదార్థాలు ప్రేలుతున్నాయి!
నా జీవితంనిండా నీ ప్రయోగాల
విషవాయువులు నిండుతున్నాయి!
ఈ ప్రయోగంతో దేన్ని కనిపెట్టావు?
యుగయుగాల జడత్వాన్ని
నాకు ప్రసాదించావు!
నేనా ఒక మానవుడను

నీవా ఒక వైణికుడవు!
నీ చేతిలో వీణనై నిలిచిపోయాను
వీణపై మెట్లు
అనుభవాల గట్లు
ఈ తెగిన వీణాతంత్రులు
ఇంక పలుకుతయి అపస్వరాలు
ఎందుకుప్రభూ నాకీ శాపం?"

అన్నాడు విలపిస్తూ.

ఈశ్వరుడు పలకలేదు. సర్వసంగ పరిత్యాగుడై గాఢతపస్సులో మునిగాడు.

శర్మకి దుఃఖము, కోపము వచ్చింది. ఆయనకళ్లు చింతనిప్పులై ఎర్రబడి నయి. ఆయన ఆత్మయొక్క శక్తి అయిన జ్ఞానం ఆ అగ్నిలో భగ్గున మండింది.

బీరువాలోంచి మందుల సీసాలు తీశాడు. అవన్నీ తను కనిపెట్టినవి. ఆయన ముఖం వివర్ణమైంది. క్షణకాలం వాటివంక చూశాడు. ఆవేశంలో వరుసన ఒకటొకటిగా నేలకేసి కొట్టాడు.

"ప్రొఫెసర్! ఆపండి, ఏమిటది?" అంది పద్మ అరుస్తూ.

కాని శర్మ ఆగలేదు.

"వాటిని నాశనం చేస్తాను. నేను నాశనమైపోతాను," అన్నాడు ఆవేశంతో.

పద్మ నిర్ఘాంతపోయి ఆయన్నాపలేక చూస్తూ నిలబడిపోయింది.

## 4

"శర్మా!"

విచిత్రమైన పిలుపు. ఎంత నెమ్మగా వున్నదో అంత తీవ్రంగా వుంది.

ఎంత తీవ్రంగా వుందో అంత ప్రేమ వున్నది.

శర్మ ఎత్తినచెయ్యి ఎత్తినట్లే వుంది.

"ఆగు నాయనా! ఎందుకంత ఆవేశం?

శర్మ స్థాణువై నిలబడిపోయాడు.

స్వామి ప్రజ్ఞానందని చూడగానే శర్మకి దుఃఖం కట్టలు త్రెంచుకుంది. ఆయననోరు మూగవోయింది.

"ఎంతపని చేస్తున్నావు శర్మా? నీ వెంత తప్పు చేస్తున్నావో తెలుసా?" అన్నారు స్వామి శర్మని సమీపిస్తూ.

శర్మ చిత్తరువై నిలబడిపోయాడు. ఆవేశం తగ్గిపోయేసరికి ఆయనలో విచిత్రమైన స్థితి ఏర్పడింది. ఆయన ముఖం పాడుపడిన దేవాలయమే అయింది.

"నీ బాధ నాకు తెలుసు. కాని అంత మాత్రంచేత, దాన్ని అందరిబాధా చేస్తావా? ఈ దీప మారినంత మాత్రాన లోకమంతా చీకటి కావలిసిందేనా?" అన్నారు స్వామి ప్రేమగా స్పర్శించి.

ఈస్పర్శతో శర్మ మనస్సు మేలు కున్నట్లయింది. ఒక నవజాగృత చైతన్యం ఆయన ముఖంలో జ్యోతిలా ప్రకాశించింది.

"స్వా-మీ!" అన్నాడు గాద్గదికంగా.

"ఈ మరణం నిన్ను జ్ఞానదరిద్రుడ్ని చేసింది. ఇది నీకు మరో అనుభవం. నిగ్రహించుకో —"



శర్మ మెదలకుండా వూరుకున్నాడు రెండు నిముషాలు.

"ఇంక నాకు జీవిత మెందుకు స్వామీ ? 'సమాధి ఫలక మే నా జీవితమైతే నాకథని నేనే నా ఫలకంమీద వ్రాసుకుంటాను.' నాకోసరం నాసమాధి ఎదురుచూస్తూ వుంటుంది. నాకు శలవివ్వండి —" అన్నాడు రెండరచేతులలో ముఖం దాచుకుని.

"ఇది దుఃఖంయొక్క ప్రభావమే నాయనా ! శాశ్వితంకాదు."

"స్వామీ ! వాడు లేకపోతే నేను బ్రతుకలేను. వాడు కావాలి. నా భూషణ్ నాకు కావాలి," అన్నాడు రోదిస్తూ.

స్వామి శర్మబుజంమీద ఆప్యాయంగా తట్టారు.

"వద్దు స్వామీ ! నాకీ దుఃఖం వద్దు. ఇంతకన్నా నేను మరణిస్తాను."

స్వామినిట్టూర్చారు !

"ఎక్కడ సుఖము వుందో. అక్కడ దుఃఖము వుంది. నీ వ్యక్తిత్వమే నీకు విజయాన్ని చేకూరుస్తుంది !"

శర్మ కీమాటలు వినపడలేదు. ఆయన తనని తాను మరిచిపోయినాడు.

"నేను సత్యాన్ని ప్రేమిస్తున్నాను. ఆ సత్యమే నన్ను ఆశీర్వదిస్తుంది," అన్నాడు చేతులెత్తి నమస్కరిస్తూ.

"ఇది మాయ నాయనా! నీ మనస్సే జగత్తు. ఈ దుఃఖం క్షణికమే! సుఖ దుఃఖాలు రెండూ అశాశ్వితాలే! జ్ఞానమే ఈమాయను తొలగిస్తుంది. బాధపడకు."

శర్మ మౌనంగా వూరుకున్నాడు కాని ఆవేశంచేత ఆయన ఉచ్ఛ్వాస నిశ్వాసలు తీవ్రమైనయి. ఆయన ముఖం శోకాచ్ఛాదిత మైంది.

"ఇక నేను నా జీవితంలోపరిపూర్ణత నెలా సాధించగలను స్వామీ? వాడు నా పంచప్రాణాలు! ఈ సంగతి మీకు తెలుసు,'' అన్నాడు తల కొట్టుకుంటూ శర్మ.

"ఆత్మకి కేంద్రం దేహములో ఎక్కడోఒక చోట వుంటుంది. ఆ కేంద్రం మారిపోవటమే మృత్యువు. నీ ప్రతిబింబమే ఈశ్వరుడు. మానవు లందరు ఒకటే! ఒకే జ్ఞానాతీతమైన పదార్థం యొక్క ప్రతిరూపాలు. ఈ ఏకత్వాన్ని చూడగలిగితే నీవు మోహాన్ని జయిస్తావు. ఈ సత్యం నీకు దుఃఖోపశమనం కలిగిస్తుంది,' అన్నారు స్వామి.

"స్వా—మీ!" అన్నాడు శర్మ.

ఆయన ముఖంలో మృత్యువులాంటి చీకటి ప్రాణం పోసుకుంది.

వ్యక్తం చేయలేని ఒక వేదన గుండె గొంతుకలో కొట్లాడింది. జీవితానికి లక్ష్యమే నశించినట్లయింది.

"ఇంత చదువుకున్నవాడివి నీవే ఇలా బాధపడటం అవివేకం శర్మా!"

"లేదు స్వామీ! ఇక నాకు మిగిలింది అదే! నాకు జీవితంలో ఏమీలేదు—" అన్నాడు కంపితస్వరంతో.

శర్మ జీవచ్ఛవంలా కుర్చీలో కూలబడ్డాడు.

"ఇది కర్మ అంటారు. 'కర్మణ్యేవాధికారస్తే'... అని సంతృప్తి పడమంటారు. దురదృష్టం అని అభివర్ణిస్తారు. కాని నా వేదన ఎవరికి తెలుసు? నా బాధ నెవరు అర్థంచేసుకుంటారు?" అన్నాడు శర్మ విలపిస్తూ.

స్వామి ఎంతచెప్పినా ప్రయోజనం లేకపోయింది.

"నీ వింత బలహీనుడి వెందుకు కావాలి శర్మా? నిన్ను నీవే ఉద్ధరించుకోవాలి. అప్రతిహతమైన శక్తితో పనిచేస్తే నీవు సాధించలేని దేమిటి?"

శర్మ నిట్టూర్చాడు. ముఖంపైన స్వేదబిందువులను తుడుచుకోవాలని రుమాలు తీశాడు. కాని అప్పటికే అది కొన్నికోట్ల కన్నీటిచుక్కలను భరిలచింది. ఇక భరించేశక్తి లేదు.

స్వామి శర్మ తలమీద చెయి వేసి నిమురుతూ, "శర్మా! పిచ్చివాడివి కాబోకు," అన్నాడు.

శర్మమనస్సుకు తేలుకుట్టినట్లయింది.

ఆయన జీవితంలో 'శాంతి సూర్యబింబము' అస్తమించింది. అశాంతి

గాఢాంధకారంలా వ్యాపించింది. హృదయము భగభగ మండింది.

"నేను పిచ్చివాడినే! నాకు నిజంగా మతిపోయింది. నేను మరణిస్తాను," అన్నాడు పెద్దగా అరుస్తూ.

ఆయన చేతిలోని మందుసీసా కెవ్వన అరిచి 'మమత'లా బ్రద్దలయిపోయింది.

"ఈ విలయం నీ మనస్సుకే నాయనా! ఈ బాహ్యప్రపంచమంతా మిథ్య. నిన్ను నీవు తెలుసుకో. మాయాధీశుడు ఈశ్వరుడు. నీ వా ఈశ్వరుని ప్రతిరూపానివి. ఈ దుఃఖానికి లొంగిపోతావా? నీ జీవితంలో తిరిగి సూర్యుడు ఉదయిస్తాడు."

శర్మ మనస్సు కంపించింది. ఆయన మాట్లాడలేకపోయాడు.

"శర్మా, జ్ఞానదారిద్రుడవు కాబోకు. మానసికశాంతి లేకపోతే నీ జ్ఞానసంపద బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది – ఇది భ్రాంతి –"

"ఒకవేళ ఇది భ్రాంతే అయినా నేను దీనినే కోరుకుంటాను స్వామీ! నా కొడుకును నాకు చూపించండి –" అన్నాడు ప్రాధేయపడుతూ శర్మ.

"నీ హృదయంలో ప్రేమ, ధర్మము సజీవమై వున్నంతవరకు నీ కొడుకులో ఏ చైతన్యము వున్నదో దాన్ని అందరిలోనూ చూడగలవు. అదే నీలోనూవుంది; అంతే. నీకు బాధ వుండదు. ప్రేమ ఈ ఏకత్వాన్ని ప్రకటిస్తుంది."

శర్మ స్వామి ముఖంలోకి చూశాడు. ఇద్దరిచూపులూ కలుసుకున్నాయి. స్వామి చూపులు, శర్మ గుండెలోనుండి దూసుకుపోయినయి. శర్మ కళ్ళు మూసుకున్నాడు. ఆయన మనస్సు చివతీతమైన స్థితికి పోయింది. సర్వ ప్రకృతి స్థంభించి పోయినట్లయింది. ఆయన హృదయంలో జ్యోతి వెలిగింది. స్వామిముఖం అఖండ తేజోమయమైన సత్యంలా ప్రకాశించింది. శర్మ ఒక్కసారి కళ్ళు తెరిచాడు. చుట్టూ ఏమీ కనపడలేదు.

శర్మ బరువుగా కళ్ళుమూసుకున్నాడు. ఒక్కసారిగా బాహ్యస్మృతి తప్పినట్లయింది. ఇది భ్రాంతి కావచ్చు. వింత అనుభూతి కావచ్చు!

మెల్లగా భూషణ్ లేచి కూర్చున్నాడు.

"భూ–ష–ణ్!" అన్నాడు సంతోషంతో వగరుస్తూ.

భూషణ్ కళ్ళు విప్పి తండ్రిని చూశాడు.

"నే నెవర్ని? ఎక్కడినుండి వచ్చాను?"

"నువ్వు నా కొడుకువి, నాభూషణ్‌వి. నాకోసం బ్రతికావు," అన్నాడు ఆనందంలో తేలిపోతూ శర్మ.

భూషణ్ బలహీనంగా నవ్వాడు.

"పొరబడ్డారు."

"పొరపాటా!" అన్నాడు శర్మ ఆశ్చర్యంగా.

"పొరపాటే, ఋణాలు బంధాల

నేర్పరుస్తాయి. ఆ ఋణం తీరిపోవటం తోనే మానవుడు మరణిస్తాడు. ఆ మానవుల మధ్య మమత మాయలా క్రమ్ముకుంటుంది. ఈ దుఃఖానికి అజ్ఞానము, అసమానత్వము, వాంఛ — ఇవి మూల కారణాలు." కలలో వుండి మాట్లాడుతున్నాడు భూషణ్.

"భూ—ష—ణ్ !'' అన్నాడు శర్మ నిర్ఘాంతపోయి.

"ఎందుకు బాధ? ఎవరికోసరం."

"భూ—ష—ణ్ !"

భూషణ్ జాలిగా నవ్వాడు.

"గడిచిన అనంతంలో
మనం లేము
గడవబోయే అనంతంలో
ఉండబోము
ఈ అగాధ ఆద్యంత రహిత
శూన్యంలో
ఒక్క—క్షణం ఈ నేననే వెలుగు —"
(చలం)

అంతే! నేను నీకు లేను. నాకు నువ్వు లేవు. కాని నాలోనూ, నీలోనూ అందరిలోనూ వెలిగేది ఒకే చైతన్యము! ఆ చైతన్యమే ఈశ్వరాంశ అయిన 'ఆత్మ.' ఆత్మకి ఆత్మ ఈశ్వరుడు. అది అనంతమైనది; స్థిరమైనది. దాన్ని దర్శించగలిగితే మానవులందరూ ఒకటే అని తెలుసుకుంటావు. ఆత్మ సాక్షాత్కారము పొందినవారికి దుఃఖ మెక్కడిది?" అన్నాడు భూషణ్.

శర్మ కళ్ళవెంబడి నీరు చారికలు కట్టింది.

ఆయన కళ్ళజోడులోంచి వింత అనుభవాలు తొంగిచూస్తున్నాయి. ఆయన కంపించిపోతున్నాడు.

"భూ ష ణ్! నీ వేమి మాట్లాడుతున్నావు?" అన్నాడు ఆదుర్దాగా ముందుకు వంగి.

"ఆశ ఉత్తరధృవం, విధి దక్షిణ
ధృవం.
మనిషి రెండింటిమధ్యా బంతిలా
ఎగిరిపడే ప్రహసనం." (— తిలక్)

శర్మ మాట్లాడబోయాడు. కానిమాట లేమీ పెగిలిరాలేదు. ఆయన అధరాలు కంపించినయి. ఈ స్వగతంలో ఎంతవ్యధ? ఎంత ఆవేదన? భూషణ్ మాటలు నూతిలోని గొంతుకలా ప్రతిధ్వనిస్తున్నాయి — నీ మందులు నా కుపయోగపడలేదంటే అది నా దురదృష్టం, నా కర్మ. కాని నీ పరిశోధనలు ఇతరులకు ఉపయోగపడుతయి. ప్రాణదానం చేస్తయి. నీ అనుభవాలలోంచి నీలాంటి వాళ్ళు ఎందరో ఉదయిస్తారు. విశ్వమానవ కల్యాణానికి వారు కారకు లవచ్చు. నీ జీవితంలోంచి వేలకొద్దీ సూర్యులు ఉదయిస్తారు! నీకు భవిష్యత్తు వుంది—"

శర్మ మనస్సులో సంఘర్షణ జరుగుతున్నది.

ఇది భ్రమా? ఇది భ్రాంతా?

భూ—ష—ణ్!" అన్నాడు ఓడిపోతూ.

"ఏకత్వానికి మూలము అస్తిత్వమే. దానితరువాత మెట్టు పరిపూర్ణత. అదే శాంతి! అదే చైతన్యం. అదే భగవంతుడు. సర్వమానవులను ప్రేమించి సేవించటం ఈశ్వరుని సేవించటమే! అదే ఈశ్వరుని విశ్వరూప సాక్షాత్కారము - సత్యసాక్షాత్కారము. ఈ జీవితాని కంతము దుఃఖము కాదు."

శర్మ తల తిరిగిపోయింది. అతని కనులముందు పొగమంచు క్రమ్మింది. ఏమిటిది? వీడి కింత వేదాంత మెక్కడిది? ఏ అనుభవాలలోంచి వీడిజీవితం వడబోయబడింది? అస లిదంతా ఏమిటి?

ముఖాభాసకో దర్పణే దృశ్యమానో
ముఖాత్వాత్ పృథక్త్వేన నైవాస్తివస్తు,
చిదాభాసకో ధీషు జీవోపి తద్వత్
సనిత్యోపలబ్ధి స్వరూపోహ మాత్మా"

అన్నాడు భూషణ్ ఆ పొగమంచులో అదృశ్యమైపోతూ.

స్వామి చేయి ఆయనమీదనుండి తీసివేశారు.

శర్మకి ఏం జరిగిందో తెలీ లేదు. ఒక్కసారిగా ఆయనమనస్సు మేల్కొన్నది. ఆయన ఆత్మ జాగృత మైంది. ఈ చీకటిలోంచి సత్యంలోకి పోయాడు.

తడబడుతున్న అడుగులతో మెల్లగా వెళ్ళి భూషణ్ మీద వున్న దుప్పటి తొలగించి చూశాడు.

భూషణ్ నిశ్చలంగా నిద్రపోతున్నాడు! మెలకువ లేని నిద్ర.

ఆయన హృదయం దడదడలాడింది. ఆయన ఒక్కనిమిషం చైతన్య రహితు డైనాడు.

తరువాత - ఆయన ముఖం మేఘాలు తొలగిపోయిన తరువాత సూర్యబింబంలా ప్రకాశించింది.

ఇది మరో స్థితి. జీవితంలోనూ, మహాసౌందర్యంలోనూ వైవిధ్యంపొందిన తొలిప్రత్యూష.

శర్మ చలించిపోయాడు.

హృదయాంతరాలలోని మరో జగత్తులోకి చొచ్చుకుపోయాడు. ఆయన గుండెల్లో సృష్టి పుటలు విప్పుకుంది.

పంచభూతాలతో సంయుక్తమైన ప్రకృతిలో నేను అనే దీపం వెలిగింది. ఆయన కన్నులనుండి గాఢనిద్ర జారిపోయింది.

అ మోడ్పు కన్నులతో ఈశ్వరుని ముందు ప్రణమిల్లి.

"The Night is dark
And I am far from Home
Lead thou me on—"

అనుకున్నాడు.

శర్మ లేచి "అవును నాకు దుఃఖం లేదు. బాధ లేదు. నేను ఆనందస్వరూపుడ్ని." అనుకున్నాడు.

స్వామి నవ్వుతూ శర్మ వంక చూశాడు.

శర్మ ముఖంలో సత్యంలా వింత కాంతి అలుముకుంది.

ఆ కాంతిలో భూషణ్ చితి మండిపోయింది.

———